ఉత్సాహంగా మారథాన్ రన్



సాక్షి, సిటీబ్యూరో: మియాపూర్‌లోని ఎస్ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో ఆదివారం ఉదయం 3కె, 5కె మారథాన్ రన్ ఉత్సాహభరితంగా సాగింది. ప్రముఖ మారథాన్ రన్నర్ లీనా రాయ్ నేతృత్వంలో జరిగిన ఈ మారథాన్ రన్‌లో దాదాపు నాలుగు వందల మంది వరకు పాల్గొన్నారు. నాలుగేళ్ల చిన్నారి నుంచి 82 ఏళ్ల వృద్ధుడు ఈ మారథాన్‌లో పాల్గొనడం విశేషం. ఉదయం ఆరు గంటలకే ఆరంభమైన కార్యక్రమంలో ప్రముఖ జుంబా ట్రైనర్ అనితా కౌశిక్ వార్మప్ సెషన్‌ను నిర్వహించారు. ఆ తర్వాత ఎస్ఎంఆర్ వినయ్ సిటీ ప్రెసిడెంట్ కె. జాన్సన్ జెండా ఊపి మారథాన్‌ను ఆరంభించారు. ఈ కార్యక్రమంలో లీనా రాయ్, వేదవ్యాస్ బూరగడ్డ, అచర్జీ, దీపక్ ఖత్రీ, శర్వానంద్, ప్రసాద్ గోరంట్ల, సీతారామ్, జేబీసింగ్, రామకృష్ణన్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



గచ్చిబౌలి: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బలరామ్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీ ఏ బ్లాక్‌లోని శ్రీరామ హైస్కూల్‌లో హోలిస్టిక్ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నిత్యం వాకింగ్, యోగా, ధ్యానం, వ్యాయామం విధిగా చేయాలని సూచించారు. బీపీ, షుగరు, ఈసీజీ, కంటి పరీక్షలతోపాటు ఇతర పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్, శ్రీరామ్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి పీఆర్ఓ నాగరాజు, మార్కెటింగ్ మేనేజర్ మాలినీదేవి, డాక్టరు సద్గురు, వైద్యసిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



శిబిరంలో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎమ్మెల్యే గాంధీ

అల్విన్‌కాలనీ: ఉచిత వైద్య శిబిరాలను పేద, మధ్య తరగతి ప్రజలు వినియోగించుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆదివారం వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్ కమ్యూనిటీహాలులో హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించటం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్‌యస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, బీఆర్‌యస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, చంద్రకాంత్‌రావు, కమల ప్రసన్ననగర్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, ట్రెజరర్ శంకర్, జనరల్ సెక్రటరి బండప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరి వెంకటేష్, డా. శ్వేత, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఓఆర్ఆర్.. కనువిందు







జిన్నారం మండలంలోని బొల్లారం సమీపంలో గల శంభీపూర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఓఆర్ఆర్ ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద గ్రీనరీ కనువిందు చేస్తోంది. పచ్చదనం చూపరులను ఆకట్టుకుంటోంది.

– జిన్నారం(పటాన్‌చెరు)

నయనానందకరం.. కూచిపూడి నృత్యం



మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం అక్షత మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ గురువు నిహంత్రి రెడ్డి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను అలరించారు. ఇందులో ముదాకర, ఆనందనర్తన గణపతిం, గరుడగమన తదితర అంశాలను కళాకారులు ప్రణవి, ఇషిత, ఆద్య, ఆరాధ్య, షైనీ, మహాలక్ష్మి, హంసిత, అక్షయ, అదితిరి, అవంతిక, వైష్ణవి, విదిష, శాన్వి, చార్వి, స్నిగ్ధ పాల్గొన్నారు.

బిజినెస్ వర్క్‌షాప్

మాదాపూర్: తెలుగు రాష్ట్రాలకు చెందిన ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఫ్రీబిల్ట్ బిజినెస్‌లు, కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాల పేరిట మాదాపూర్‌లోని వెస్ట్‌సైడ్ హోటల్‌లో ఆదివారం బిజినెస్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. బిజినెస్ మెంటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా ఏ పరిశ్రమ ముందుకు వచ్చినా ముద్ర వంటి లోన్స్ ద్వారా కేంద్రప్రభుత్వ ప్రోత్సాహకాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కువ మందికి ఉపాధి ప్రాతిపదికన స్కీమ్స్ ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో క్రెడ్ మేటర్స్ ప్రతినిధి బాబు పోతిరెడ్డి, రేరా న్యూస్ ప్రతినిధి గిరిధర్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే..

హఫీజ్‌పేట్ : వేమన కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని వేమనరెడ్డి కాలనీ, శంకర్‌నగర్, భవానీపురం, సురక్ష ఎన్‌క్లేవ్, శిల్ప ఎన్‌క్లేవ్, శ్రీరాంనగర్, దీప్తిశ్రీనగర్, కెపిఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్, పీజేఆర్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు ఉంటే ఈ ఫోన్ నంబర్లు 9490153512, 8985564919లలో సంప్రదించవచ్చని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సమాచారం

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు బయలుదేరు రైళ్ళ వివరాలు..

- 4.40 అమరావతి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి -విజయవాడ
- 6.15 జన్మభూమి ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి- వైజాగ్
- 12.25 దేవగిరి ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి- సీఎస్ఎంటీ (ముంబాయి)
- 18.25 నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి-తిరుపతి
- 18.30 కోకనాడ ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి-కాకినాడ (సోమ, బుధ, శుక్ర) (19.00 మంగళ, గురు, శని)
- 20.30 గౌతమి ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి- కాకినాడ
- 21.05 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి-నర్సాపూర్
- 21.40 హంసఫర్ ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి-ఇండోర్ (ఆదివారం)

ఘనంగా చక్రతీర్థం

- ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



రాయదుర్గం: రాయదుర్గంలోని వేంకటేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య చక్రతీర్థం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి స్వామి వారికి అశ్వవాహన సేవ నిర్వహించారు. కాగా ఆలయం ముందున్న ఖాళీ స్థలంలో లంకాదహనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తిలకించారు.

హోమియో క్లినిక్ ప్రారంభం



రాయదుర్గం: గోపన్‌పల్లిలో హోమియో క్లినిక్‌ను గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియోలో ఎలాంటి సైడ్ ఎఫెక్స్ లేకుండా తక్కువ వ్యయంతో విలువైన వైద్యాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, సుచరిత, స్థానిక నాయకులు అనంతయ్య,శేఖర్, శంకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటాం

జిన్నారం(పటాన్‌చెరు): కార్మికులకు అండగా ఉంటామని ఐఎన్‌టీయూసీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు శివసాయి అన్నారు. ఆదివారం జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో ఐఎన్‌టీయూసీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసాయి మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, ఇమ్రాన్, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయాల్లో ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు టౌన్: మహాశివరాత్రి మండల పూజలలో భాగంగా పటాన్‌చెరు టోల్‌గేట్ సమీపంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో, చైతన్యనగర్ కాలనీలోని మహాదేవుని ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటలకు పంచామృత అభిషేకం జరుగుతుందని ఆలయ అర్చకులు మహేష్, ఓంకార్‌లు తెలిపారు. మధ్యాహ్నం శివ స్వాములకు, భక్తులకు అన్నదానం ఉంటుందని, భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

శేరిలింగంపల్లి: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. ఆదివారం నల్లగండ్లలో జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జితేంద్రచారి, నారాయణ, నాగార్జున, ఎ పరమేశ్వరచారి, నాగరాజు, ప్రభాకర్, సంతోష్, రంగారావు, నాగ సుబ్రమణ్యం తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.



మహిళా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

హఫీజ్‌పేట్ : చందానగర్ గంగారంలోని మహిళ దక్షిత సమితి విద్యా సంస్థల కాలేజీలో ఆదివారం ఏపీ రాజరాజేశ్వరి మహిళ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతనశాఖను పారిశ్రామిక వేత్తలు సజ్జన్ కుమార్ గోయెంక, మధుసూదన్ సొంతలియా, మైక్రోసాఫ్ట్ సీనియర్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, మహిళ దక్షిత సమితి విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ సరోజ బజాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మున్న జగేటియా, జ్యోతి కబ్రా సింగ్, డైరెక్టర్స్ పాల్గొన్నారు.

సందడిగా బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

హఫీజ్‌పేట్ : మియాపూర్ గాయత్రీ బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 13వ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను మియాపూర్ జనప్రియ అపార్టుమెంట్స్‌లోని షిర్డి సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. ఈ వేదికలో నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వధూవరుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇందులో సుమారు 20కి పైగా వివాహాలు నిశ్చయమైనట్లు అసోసియేషన్ ప్రతినిధి మూర్తి తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బెనారస్ బాబు, గొల్లపూడి రాజేశ్వర్‌రావు, పీఆర్‌కె మూర్తి, సోమయాజులు, రాంబాబు, శంకర్ శర్మ, రాఘవ, తిరుపతి శేషగిరి, విజయలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ ఏదులకు గౌరవ డాక్టరేట్



గౌరవ డాక్టరేట్‌ను స్వీకరిస్తున్న ఎస్‌సీఎస్‌సీ మాజీ సెక్రటరీ జనరల్ కృష్ణ

రాయదుర్గం: సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) మాజీ సెక్రటరీ జనరల్ కృష్ణ ఏదులకు మానవత్వంలో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ ఫ్లోరిడా డాక్టరేట్‌తో సత్కరించారు. కృష్ణ ఏదుల ప్రస్తుతం అసోచామ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కి సీఎస్ఆర్, సస్టేనబిలిటీ చాప్టర్‌కు కో చైర్‌గా ఉన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ప్రపంచ శాంతి సదస్సులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కొవిడ్ మహమ్మారి సమయంలో సమాజానికి మానవతా దృక్పథంతో ఆయన చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందించారు.